**కథ**

సరళ బావ ...ది... అంటే అందంగా అని కాదు, ఆత్మస్థయిర్యంగా! కొబ్బ... బోండాంను బండి కొసమీద పెట్టి ఒక్కవేటుకే ముచ్చె తీసి స్ట్రా వేసి కస్టమర్‌కిచ్చింది. చేతులు ఓణీకి తుడుచుకుని డబ్బులు అందుకుని డబ్బాల్ వేసి చిల్లర తీసిచ్చింది.

ఇంతలో ఇంకెవరో వస్తే ''మీకేం కావాల...?'' అనడిగి చకచకా ద్రాక్షపళ్లు తూకం వేసి...ంది. పైనాపిల్‌ను కసకసా కోసి ప్యాకింగ్ బ్యాగ్... వేసి...స్తుంటే అలాగే చూడాలనిపించింది.

''ఏంటలా చూస్తున్నారు? మీకేం కా...?'' అనడిగింది నా వైపు చూసి.

'ఏం వద్దు' అన్నట్టు తల అడ్డంగా ఊపా...

ఇంకో కస్టమర్‌కు ద్రాక్ష తూకం వే...ంటే ''ఏయ్ సరిగా తూయి'' అంటూ కసిరాడ...ను.

''మీరే సరిగా చూసుకోండి సార్! నేను సరిగానే తూస్తున్నాను'' అని ప్యాకెట్ చేతికివ్వబోయింది.

''పావుకిలో తక్కువ తూచావు? అవునులే ఇలా మిగుల్చుకుంటేగానీ లాభాలు రావు'' విసుగ్గా అన్నాడతడు. అతని చేతిలో ప్యాకెట్ లాక్కుని మళ్లీ తూకం వేసి ''ఇప్పుడు చూడండి సార్! నావే 50 గ్రాములు ఎక్కువున్నాయి'' అని అందు...ంచి కొన్ని ద్రాక్షపళ్లు తీసుకుని పక్కన వేసుకుం...

''సరి సర్లే, అవి కూడా వెయ్యి'' అన్నా...ను అదో రకంగా మొహం పెట్టి.

''మీకు తక్కువొస్తే దెబ్బలాట! ఎక్కు...చ్చి నేను తీసినా దెబ్బలాట. ఏంటిసార్ మరీనూ...వేసి కయినా న్యాయం వుండాలండీ'' అంది నవ్వు...నే ఆ ద్రాక్షపళ్లు అతని ప్యాక్‌లోవేస్తూ.

అతనూ నవ్వుతూ వెళ్లబోతుంటే- ''వ...ం డండి సార్! పళ్లు తీసుకెళుతుండండి. ...నేం మోసం చేయనులెండి'' అంది.

అతను విసుక్కున్నా ఆ అమ్మాయికి ...పం రాకపోవడం, పైగా అతని కోపాన్నీ పోగొ...లా చేయడం నాక్కూడా సంతోషం అనిపించి...

''అవునమ్మాయ్! అతనికి తూకం ఎ...వేశావు కదా! నీకు నష్టం రాదూ?'' అన్నాను న...

''నేనేం ఎక్కువ వేయడానికి పిచ్చిదాన్నా? ...హా వ్యాపార మెళకువలు మాకుంటాయిలే ...పి. ఎక్కువ చూపెట్టానంతే'' అంది.

ఇంచుమించు పదహారేళ్లు వుంటాయే...! లంగా వోణీలో సన్నగా నాజూగ్గా వుంది.

''ఇంత చక్కగా మాట్లాడుతున్నావు. చ...వుకోకుండా నీకీ వ్యాపారమెందుకు?'' అడిగాన్నే...

''చదువుకోవాలని ఎవరికుండదు...? తొమ్మిదో తరగతి చదువుతుండగా మా నాన్నను వినాయక నిమజ్జనం రోజు ఇక్కడే, ఈ పళ్ల షాపులోనే చంపేశారండీ.''

''చంపేశారంటావేమిటే, చనిపోయాడను'' పక్కనుంచి ఓ స్త్రీ కంఠం సరిదిద్దింది. అప్పటి వరకూ ఆమె ఆ అమ్మాయిని గమనిస్తూ వుందని నాకు తట్టనే లేదు.

''తను మా అమ్మండి! నిజం ఒప్పుకోవాలంటే భయం. చంపేశారని నేను చెప్పుకుంటూంటే మా

# పావు కిలో ధైర్యం కావాలి

నాన్నను చంపిన రౌడీలు నన్నూ ఏమైనా చేస్తారేమోనని భయమండి. అందుకే ఎవరికీ నిజం చెప్పనీయదు'' నవ్వుతూ వాళ్లమ్మ వైపు చూసి మరో గిరాకీ రావడంతో ఐదు కొబ్బరి బోండాలను అలవోకగా నరికేసి స్ట్రా వేసి ఇచ్చింది. వాళ్లు తాగాక బోండాలను నిలువునా నరికి గీరి ముచ్చికను స్పూన్‌లా పెట్టి ఇచ్చి, ''అమ్మా బోండాల డబ్బులు తీస్కో'' అని ఎవరో కమలాపళ్లు బేరమాడుతుంటే అటు తిరిగింది. చెప్పిన ధరలో సగానికి బేరమాడాడతను.

''మరీ అంత తక్కువ రేటుకు దొరికితే ఈపాటికి మేం లక్షాధికారులం అయ్యుండేవాళ్లం సార్! మీరడిగే రేటు మాకే పడలేదు'' నవ్వుతూనే చెప్పింది. అతను వెళ్లిపోబోతూంటే ''అదేంటి సార్! అలా వెళ్లిపోతారు. నేనో రేటు చెప్పాను. మీరో రేటు అడిగారు. మధ్యలో బేరం వుంటుంది కదండీ. రండి రండి'' అంటూ అతను అడిగిన ధరకు దగ్గరగా పళ్లు ఇచ్చి ''అమ్మా డబ్బులు తీస్కో'' అని నా వైపు చూసి నవ్వింది.

ఇంతలో హడావిడిగా దూసుకొచ్చాడొకతను. పహిల్వాన్‌లా వున్నాడు. మొహం చెదిరి అలసటగా వుంది.

''ఏంటి సూరి కంగారుగా వున్నావ్?'' అడిగిందా అమ్మాయి.

''వాడితో నీకేంటి మాటలు? వాణ్ని పోనీ!'' అరిచింది వాళ్లమ్మ.

''సూరి లేనిదే నేనుండలేనని చెప్పాగా. రా! సూరీ కళింగరి తింటావా?'' అడిగింది ఎంతో ప్రేమగా. అతను అడ్డంగా తలూపి ఆయాసపడసాగాడు.

''వాణ్ని పొమ్మను! లేకపోతే బోండా నరికినట్టు ఇద్దరినీ నరికేస్తా'' కూర్చున్న చోటు నుంచి లేచింది సరళ తల్లి లక్ష్మి.

''ఏంటే, నన్నూ సూరినీ చంపుతావా? జోకులాపు! సూరిని చంపే మొనగాడు ఈ సిటీలోనే లేడు. అందుకే వాడంటే నాకిష్టం'' అని సూరి వైపు చూసి నవ్వి తర్బూజ రెండుగా కట్ చేసి సూరి చేతికి అందించింది.

''థూ... నా కడుపున చెడబుట్టావే! నీ అబ్బను చంపిన వాడితో నీకు పరిచయాలేంటే? ఇదే మీ అబ్బ చూస్తే రెండు ముక్కలు చేసేవాడే'' అంది ఈసడింపుగా.

''ఎవర్ని? వన్నా ఆడ్నా?'' అంది సరళ తల్లిని ఇంకా రెచ్చగొడుతూ.

''ఆడ్నీ నిన్నూ కూడా'' అంది లక్ష్మి ఇంకా కోపంగా.

''ఆడ్ని సంపలేకనే గదే, నీ మొగుడు సచ్చింది'' అనరిచి ''మా అమ్మ మాటలు పట్టించుకోకు సూరీ!'' అంది సరళ అనునయంగా.

అప్పటి వరకూ సరళపై నాకున్న అదో రకమైన భావన చప్పున తొలగిపోయింది. 'ఛీ, తల్లి బాధను అర్థం చేసుకోలేని మనిషి' అనిపించింది.

ఆటవిక కన్యలా, అవసరాలు తీర్చుకునే అడవి మనిషిలా అనిపించి రెండడుగులు వెనక్కి వేసి బయలుదేరాను ఇక సరళను చూడాలనిపించక.

అప్పుడే సరిగ్గా ఓ గుంపు పరుగెత్తుకుంటూ రావడం, అందరూ షాపుల షట్టర్లు వేసేయడం క్షణంలో జరిగిపోయింది. నిలకడగా నిలుచున్న సూరి ఒక్క ఉదుటున బండి దాటి పరుగెత్తబోయేంతలో...

''సూరీ! ఎటు పరుగెత్తినా నిన్ను వాళ్లు చంపేస్తారు. బండి కింద చెక్క మీద కూర్చో. నిన్ను నేను దాచిస్తాను'' అని బండి కింద పళ్ల గంపలు పెట్టుకునే చోటు చూపించింది. అతను ఠకీమని అక్కడ దూరి దాక్కున్నాడు. అతను కనిపించకుండా వుండేందుకు గబగబా గోనెసంచులు మూసి బండి పక్కకు నెట్టుకుంటూ వెళ్లసాగింది.

''పాపిష్టిదానా! ఆడ్ని నువ్వేందే కాపాడేది?'' అనరిచి చేతికందిన పళ్ల చాకును కూతురివైపు విసిరింది లక్ష్మి. అది సరిగ్గా బండి నెడుతున్న చేతికి గుచ్చుకుంది.

''అమ్మా!'' అనరిచింది సరళ. అది బాధో,

క్రోపమో అర్థం కానంత తేడాగా వుంది.



ఇదంతా సినిమా చూస్తున్నట్టువ్న నా అమాయకత్వాన్ని చూసిందేమో, చెయ్యిపట్టి ఒక్క లాగు లాగి ''ఇక్కడ దాక్కోండి'' అంటూ గంప చూపించింది లక్ష్మి. ''పాపం సరళ'' అన్నాన్నేను.

''నాకేం కాదు, మీరు దాక్కోండి'' అని అరిచి బండిని ముందుకు తోసుకెళ్ల సాగింది సరళ.

''ఒసేయ్! వాడ్ని వదిలి నువ్వు రావే'' పిచ్చిగా అరిచింది లక్ష్మి. ఆ మాటలు విననట్టుగానే ముందుకు సాగింది సరళ. అతన్ని కాపాడాలనే సరళ తెగువ నాకూ అసహ్యం అనిపించింది.

గుంపుగా వచ్చిన రౌడీ మూకలు ఎవరికోసమో వెతుకుతున్నట్టుగా అంతా గాలిస్తున్నారు. షాపు ఓనర్స్‌ను ఏదో అడుగుతున్నారు. చేతుల్లో సైకిల్ చెయిన్లు, ఐరన్‌రాడ్స్, తల్వార్లు ఉన్నాయి.

నేనున్న షాపు దగ్గరకు వచ్చారు. ''సూరిగాడ్ని సూసింౖడా'' అని లక్ష్మినడిగాడొకతను.

''లేదు, లేదు'' అందావిడ తడబ తూ. సరళ మాౖతం బండిని బలంగా తోసుక టూ చౌరస్తా వైపు వెళ్తోంది. లక్ష్మితోపాటు నాక చెమటలు పట్టేశాయి.

ఇంతలో గుంపు అటు పరుగెత్తి ''ఏ నారాయణ కూతురుగదే నువ్వు'' అనడిగాడు టిగా సరళను.

''ఔ అన్నా'' అని జవాబిచ్చింది.

''గీడ గింత గడబిడవుతుంటే ఏ జేస్తున్నవ్?'' దబాయించాడతను.

''నేను రోడ్డవతలికి బోవాలన్న'' అంది బెదురు లేకుండా.

''జల్దీపో'' అని తనూ బండి మీద తులేసి కాస్త దూరం తోశాడు.

''వీళ్లందరూ సూరిని సంపటానికే న్చారు. సూరిగాడు బండి కింద వున్నాడని తెలిస్తే డితో పాటు దీన్నీ చంపతరు'' అని కళ్లనీళ్లు పె వణక సాగింది లక్ష్మి. నాకు బీపీ పెరిగింది.

సరళ బండిని చౌరస్తాలో ఆపింది. ''ఓయన్నా రాములూ! ఓయన్నా ఎంకటేశూ!'' అని అరిచింది. అందరూ సరళ వైపు చూడగానే రెండు చేతులూ గబగబా ఊపింది రమ్మని.

''సూరిగాడు గావలె గదా మీకు, గీడున్నడు'' అనరిచింది గట్టిగా.

అందరూ ఒక్క ఉదుటున వచ్చి బండిని చుట్టుముట్టారు. సూరికి సీన్ అర్థమైనట్టుంది. బయటకు వచ్చి సరళను ఒడిసిపట్టుకుని-''నా మీన దెబ్బ వడితే దీన్ని సంపుత'' అంటూ గొంతు పట్టుకున్నాడు.

''గట్ల నాకోసం జూడకుంౖడన్నా! నేసస్తే సచ్చినా, ముందు వీడ్ని నరకంౖడి! గిప్పుడీడు తప్పించుకుంటే మల్ల దొరకడు. సంపండన్న సంపండి'' అరిచింది సరళ.

అంతే, సరళను ఎవరు ఇవతలకు లాగారో తెలీదుగానీ సరళ గుంపులోంచి బయటపడి చెట్టు దగ్గరకొచ్చి తల్లికోసం వెదకసాగింది. లక్ష్మి కనిపించగానే- ''అమ్మా!'' అంటూ కౌగిలించుకుంది.

సూరిని నరికి గుంపు మాయమైంది. తల్లి చేతులు విడిపించుకుని వెనక్కి తిరిగి చూసింది సరళ.

''అదుగో! అక్కడే కదా నాన్నను సూరిగాడు నరికింది. అక్కడే అక్కడే వాడూ చచ్చేలా చేశా, చూడు'' అంది ఎమోషనల్‌గా.

తల్లి కూతురి నోరు మూసి షట్టర్ దగ్గరకు లాక్కొచ్చింది. ఏమీ ఎరగనట్టు కొబ్బరి బోండాల కత్తి పట్టుకుని సరళ నా వైపు చూసి నవ్వింది మామూలుగా!

''ఇంకా మీరిక్కడే వున్నారా? ఏం కావాలి మీకు? ౖదాక్ష, బత్తాయిలు, కలంగిరి, తర్బూజా... ఏం కావాలి?'' అంది.

''పావు కిలో ధైర్యం కావాలి'' అన్నాను సరళనే చూస్తూ. *

**శ్రీలత**